
# 'మురారి' రీ రిలీజ్.. ఘట్టమనేని వారి వివాహ ఆహ్వానం..




బింద్రే

## అందరూ ఆహ్వానితులే

ఎసూపర్ స్టార్ మహేశ్ బాబు కెరీర్‌లో గుర్తుండిపోయే బ్లాక్ బస్టర్ చిత్రాలలో ఒకటి మురారి. టాలీవుడ్ క్లాసికల్ దర్శకుడు కృష్ణవంశీ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో మహేశ్, సోనాలి బింద్రే హీరో హీరోయిన్‌లుగా నటించారు. 2001లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా టాలీవుడ్ నుంచి వచ్చిన ఆల్ టైం క్లాసిక్‌లలో ఒకటిగా నిలిచింది. అయితే ఆగష్టు 09న సూపర్ స్టార్ మహేశ్ బాబు పుట్టినరోజు. ఈ సందర్భంగా బర్త్‌డే నాడు రాజమౌళి సినిమాతో పాటు మహేశ్ మూవీలపై అప్‌డేట్‌లు రానున్నాయి. అయితే మహేశ్ పుట్టినరోజు సందర్భంగా సూపర్ సర్‌ప్రైజ్ రాబోతుంది. ఈ మధ్య టాలీవుడ్ స్టార్ హీరోల బర్త్ డే సందర్భంగా వారి సినిమాలను రీ రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్, ఎన్టీఆర్‌ల బర్త్‌డే నాడు వారి సూపర్ హిట్ సినిమాలను రీ రిలీజ్ చేసి ఫ్యాన్స్ సంబరాలు చేస్తున్నారు. అయితే మహేశ్ బాబు బర్త్ డే రోజు కూడా ఆ సర్‌ప్రైజ్ ఉండబోతుంది. ఇప్పటికే మహేశ్ పుట్టిన రోజు కానుకగా పోకిరి, ఒక్కడు సినిమాలను రీ రిలీజ్ చేయగా బాక్సాఫీస్ ముందు సత్తా చూపించాయి. ఇదిలావుంటే ప్రిన్స్ బర్త్ డే నాడు మురారి మూవీ రీ రిలీజ్ కాబోతుంది. ఈ నేపథ్యంలో పలువురు అభిమానులు రీరిలీజ్ ను సోషల్ మీడియాలో డిఫరెంట్‌గా ప్లాన్ చేస్తున్నారు. కొందరూ ఫ్యాన్స్ మహేశ్ మురారి పోస్టర్‌లు వదులుతుండగా.. మరి కొందరు ఏకంగా వెడ్డింగ్ కార్డులు విడుదల చేస్తున్నారు. ఇక ఈ వెడ్డింగ్ కార్డులలో ఘట్టమనేని వారసుడు సత్యనారాయణ(సత్తిపండు) కనిష్ఠ కుమారుడు, వరుడు : మురారిని, చంటి అన్నపూర్ణమ్మ దంపతుల కనిష్ట పుత్రిక చిఎలాఎం సౌ. వసుంధరకు ఇచ్చి శ్రీ క్రోధినామ సంవత్సర శుక్ల పక్ష త్రయోధశి నాడు అనగా ఆగస్టు 9న పూర్వ ఆషాఢ లగ్నమందు వివాహం రిపించుటకు అభిమానులు నిశ్చయించినారు. కావున తామెల్లరు కుటుంబ సమేతంగా బంధుమిత్రులతో కలిసి మీ అభిమాన థియేటర్లకు వచ్చి నూతన వధూవరులను పేపర్ ముక్కలతో దీవించమని కోరుతున్నాము అంటూ పత్రికను ముద్రించారు. ఇంకా ఈ పోస్ట్‌కు దర్శకుడు కృష్ణవంశీని కూడా ట్యాగ్ చేసి.. సర్ వీలు అయితే చూడండి అంటూ కామెంట్లు పెడుతున్నారు.



# కంగువ సాంగ్ లోడింగ్ గురూ.. స్టన్నింగ్‌గా సూర్య టీం లుక్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి కంగువ . సూర్య 42వ ప్రాజెక్ట్‌గా పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానిక శివ దర్శకత్వం వహిస్తున్నాడు. సూర్య బర్త్ డే సందర్భంగా కంగువ ఫస్ట్ సింగిల్‌ను లాంచ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారని నెట్టింట అప్‌డేట్ చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఫస్ట్ సింగిల్ ఎలా ఉండబోతుందో తాజాగా విడుదల చేసిన సాంగ్ లుక్ చెప్పేస్తుంది. ఈ పాట 1000 మంది ఆర్టిస్టులతో భారీ స్థాయిలో ఉండబోతుందని కొరియోగ్రఫర్ చెప్పిన విషయం తెలిసిందే. తాజా లుక్‌తో అది నిజమేనని క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. మొత్తానికి సూర్య బర్త్ డే సాంగ్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని తెలిసిపోతుంది. ఈ లుక్ చూసిన అభిమానులు పాట కోసం వెయిటింగ్ ఇక్కడ అంటూ ఫుల్ ఖుషీ అవుతున్నారు.



కంగువలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో నటిస్తున్నాడు.కంగువ రెండు పార్టులుగా రాబోతుండగా.. కంగువ పార్టు 1 అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే లాంచ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి.కంగువను స్టూడియో గ్రీన్‌-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. 10 భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేస్తోంది.

# కన్నప్ప రిలీజ్ ఎప్పుడో చెప్పేసిన మంచు విష్ణు.. ఆ సినిమాలపై ఎఫెక్ట్ పడుతుందా?

కన్నప్ప సినిమా రిలీజ్?పై హీరో మంచు విష్ణు అప్?డేట్ ఇచ్చారు. తేదీని చెప్పకపోయినా ఏ నెలలో రిలీజ్ చేయాలనుకుంటున్నది వెల్లడించారు.భారీ బడ్జెట్?తో చాలా మంది స్టార్ నటులతో రూపొందుతున్న కన్నప్ప చిత్రంపై చాలా అంచనాలు ఉన్నాయి. ఈ మైథలాజికల్ ఫ్యాంటసీ మూవీలో మంచు విష్ణు టైటిల్? రోల్?లో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్, బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్, మలయాళ సూపర్ స్టార్ మోహన్?లాల్, కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ కూడా కీలకపాత్రలు చేస్తుండటంతో కన్నప్ప చిత్రంపై దేశవ్యాప్తంగా హైప్ ఉంది. దీంతో ఎప్పుడు ఈ చిత్రం రిలీజ్ అవుతుందా అనే ఆసక్తి నెలకొంది. ఈ తరుణంలో కన్నప్ప రిలీజ్?పై హీరో మంచు విష్ణు నేడు (జూలై 18) అప్?డేట్ ఇచ్చారు.డిసెంబర్‌లో..కన్నప్ప సినిమాను ఈ ఏడాది డిసెంబర్‌లో రిలీజ్ చేయాలని అనుకుంటున్నట్టు మంచు విష్ణు నేడు ట్వీట్ చేశారు. "డిసెంబర్ 2024 కన్నప్ప, హరహర మహాదేవ్" అని ఆయన పోస్ట్ చేశారు. అయితే, డిసెంబర్‌లో ఏ తేదీ అన్నది మాత్రం చెప్పలేదు. నెల మాత్రమే వెల్లడించారు.పుష్ప 2పై కన్ను!స్టార్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న పుష్ప 2 చిత్రం డిసెంబర్ 6వ తేదీన రిలీజ్ కావాల్సి ఉంది. ఆగస్టు 15న రావాల్సిన ఈ చిత్రం డిసెంబర్‌కు వెళ్లింది. అయితే, ఈ చిత్రంపై ప్రస్తుతం చాలా పుకార్లు వస్తున్నాయి. అల్లు అర్జున్, సుకుమార్ మధ్య విభేదాలతో షూటింగ్



ఆలస్యమవుతోందంటూ రూమర్లు చక్కర్లు కొడుతున్నాయి. దీంతో డిసెంబర్లో అయినా పుష్ప 2 వస్తుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, మూవీ టీమ్ మాత్రం చెప్పినట్టు డిసెంబర్ 6న కచ్చితంగా పుష్ప 2 వస్తుందని చెబుతోంది. ఒకవేళ పుష్ప 2 వాయిదా పడితే ఆ డేట్?కు రావాలని కూడా కన్నప్ప టీమ్ ఆలోచన. అందుకే ఇప్పుడు డేట్?ను వెల్లడించలేదని ఇండస్ట్రీ వర్గాల టాక్.మూడో వారమైతే ఈ సినిమాలపై ఎఫెక్ట్ పుష్ప 2 చిత్రం అనుకున్న డేట్?కు రిలీజ్ అయితే డిసెంబర్ మూడో వారాన్నే కన్నప్ప టార్గెట్ చేసే అవకాశం ఉంది. క్రిస్మస్, న్యూఇయర్ సీజన్ కలిసి వచ్చేలా డిసెంబర్ 19 లేకపోతే 20వ తేదీన రిలీజ్ చేసే ప్లాన్ చేయవచ్చు. అయితే, ఇప్పటికే నాగచైతన్య 'తండేల్', నితిన్ 'రాబిన్?హుడ్' డిసెంబర్ మూడో వారంలో వచ్చేందుకు డిసైడ్ అయ్యాయి. ఒకవేళ కన్నప్ప చిత్రం అప్పుడే రావాలనుకుంటే ఆ సినిమాలపై ప్రభావం పడుతుంది. ఆ చిత్రాలు రిలీజ్ ప్లాన్?ను మార్చుకునే అవకాశం కూడా ఉంటుంది.బాబీ కొల్లి దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా నటిస్తున్న మూవీ కూడా డిసెంబర్‌లోనే రావాలనుకుంటున్నట్టు టాక్. మొత్తంగా డిసెంబర్ రేసులో కన్నప్ప ఎంటర్ అవడంతో పరిస్థితులు హీటెక్కేశాయి. ఏం జరుగుతుందో చూడాలి.

కన్నప్ప చిత్రంలో ప్రభాస్ ఉండటంతో పాన్ ఇండియా రేంజ్?లో క్రేజ్ ఉండడం ఖాయంగా కనిపిస్తోంది. శివుడి పరమభక్తుడైన కన్నప్ప పాత్రను మంచు విష్ణు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. మంచు మోహన్ బాబు ఈ మూవీని భారీ బడ్జెట్?తో రూపొందిస్తున్నారు. మంచు ఫ్యామిలీకి కన్నప్ప చిత్రం చాలా కీలకంగా ఉంది.

# ఈ హారర్ మూవీ చూస్తూ కాదు.. తీస్తూనే ఆరుగురు నటులు చనిపోయారు..

హారర్ మూవీ చూస్తూ గుండె ఆగి చనిపోయిన ఘటనలు మనం ఎన్నో చూసే ఉంటాం. కానీ ఈ హారర్ సినిమా తీస్తున్న సమయంలో, తీసిన తర్వాత ఆరుగురు నటీనటులు చనిపోయిన విషయం మీకు తెలుసా? హారర్ సినిమాల్లో దెయ్యాలు వెంటాడి చంపడం మనం చూశాం. అలాంటి హారర్ సినిమాలు చూస్తూ భయంతో వణికిపోయి చనిపోయిన వాళ్లనూ చూశాం. కానీ ఓ హారర్ సినిమా తీసిన ఆరుగురు నటీనటులు ప్రొడక్షన్ సమయంలోనో, ఆ తర్వాతో చనిపోవడం ఎక్కడైనా విన్నారా? 1982లో హాలీవుడ్ లో వచ్చిన పోల్టర్‌గైస్ట్ మూవీ చేసిన మేకర్స్ కు ఈ అనూహ్య



ఘటనలు ఎదురయ్యాయి.హారర్ మూవీ సెట్స్ లో హారర్‌హారర్ మూవీ సెట్స్ లోనే హారర్ కనిపించింది ఈ పోల్టర్‌గైస్ట్ మూవీ మేకర్స్‌కి. ప్రముఖ దర్శకుడు స్టీఫెన్ స్పీల్‌బెర్గ్ స్క్రీన్‌ప్లే అందించిన ఈ సినిమాను టోబీ హూపర్ డైరెక్ట్ చేశాడు. ఓ ఫ్యామిలీ నివసిస్తున్న ఇంటిపై దెయ్యాలు దాడి చేసి వాళ్ల కూతురిని ఎత్తుకుపోయే స్టోరీతో ఈ మూవీ తెరకెక్కింది. అయితే ఆ దెయ్యం శాపంతోనే ఈ సినిమాలో నటించిన ఆరుగురు నటీనటులు చనిపోయారన్న పుకార్లు షాక్‌కు గురిచేశాయి.క్లైమ్యాక్స్ సీన్ వల్లే ఇలా జరిగిందా?ఈ పోల్టర్‌గైస్ట్ మూవీ క్లైమ్యాక్స్ లో ఇందులో తల్లి దయానా పాత్ర పోషించిన జోబెత్ విలియమ్స్.. అస్త పంజరాలు ఉన్న ఓ చెరువులోకి దూకుతుంది. అయితే అందులోని స్కెలిటన్లు సినిమా కోసం ప్రత్యేకంగా తయారు చేసినవి కావు. అని నిజమైన మనుషుల అస్తి పంజరాలు కావడం గమనార్హం. దీని వల్లే ఈ మూవీ చేసిన వారికి శాపం తగిలినట్లు చెప్పేవారు. నిజానికి అవి నిజమైన అస్తి పంజరాలను జోబెత్ కు చాలా కాలం తర్వాత తెలియడం ఇక్కడ మరో విశేషం.

ఆరుగురు మృత్యువాతపోల్టర్‌గైస్ట్ హారర్ మూవీ తీస్తున్న సమయంలో, ఆ మూవీ రిలీజ్ తర్వాత కొన్నాళ్లకే ఇందులో పని చేసిన నలుగురు చనిపోయారు. ఈ సినిమాలో లీడ్ యాక్టర్స్ పెద్ద కూతురిగా నటించిన డొమెనిక్ డూన్ ను 1982 నవంబర్ లో ఆమె బాయ్‌ఫ్రెండ్ చంపేశాడు. ఇక చిన్న కూతురుగా నటించిన హీథర్ ఓరూర్కీ కొన్నేళ్ల తర్వాత 12 ఏళ్ల వయసులోనే గుండెపోటుతో చనిపోయింది.

ఇక ఈ సినిమాలో పని చేసిన మరో వ్యక్తి లూ పెర్రీమాన్ 2009లో హత్యకు గురయ్యాడు. ఇక ఈ సినిమాలో మాంత్రికుడిగా చేసిన జూలియన్ బెక్ 1987లో క్యాన్సర్ తో చనిపోయాడు. ఇక ఇదే పోల్టర్‌గైస్ట్ 2 మూవీలో నటించిన విల్ సాంప్సన్ కూడా ఏడాది తర్వాత కిడ్నీలు విఫలం కావడంతో కన్ను మూశాడు. మూవీ సెట్స్ లో దెయ్యం ఉందంటూ, అతడు ఆ దెయ్యాన్ని తరిమేయడానికి ప్రత్యేకంగా అక్కడ పూజలు కూడా చేయించాడు. అయినా ఆ వెంటనే అతడు కన్నుమూయడం గమనార్హం.

పోల్టర్‌గైస్ట్ ఓటీటీఈ హారర్ మూవీ పోల్టర్‌గైస్ట్ ఓ క్లాసిక్ మూవీగా నిలిచిపోయింది. ప్రస్తుతం ఈ సినిమా ఓటీటీలోనూ అందుబాటులో ఉంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమాను చూడొచ్చు. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ లోనూ ఈ సినిమా ఉంది.

మరి ఆరుగురు ప్రాణాలను బలి తీసుకున్న ఈ హారర్ సినిమాను మీరు కూడా ఓటీటీలో చూసి కాస్త భయపడండి.

# తలలేని రాక్షసుడి గుప్పిట్లో చందేరి ప్రజలు.. ఆసక్తికరంగా 'స్త్రీ 2' ట్రైలర్




బాలీవుడ్ నటులు రాజ్ కుమార్ రావు, శ్రద్ధా కపూర్, పంకజ్ త్రిపాఠీ ప్రధాన పాత్రలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'స్త్రీ' (%హ్‌తీవవ%). ఐదేళ్ల కిందట బాలీవుడ్‌లో వచ్చిన ఈ చిత్రం సృష్టించిన రికార్డులు అంతా ఇంతా కాదు. కేవలం పదిహేను కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ.180 కోట్ల రేంజ్‌లో కలెక్షన్‌లు కొల్లగొట్టింది. కామెడీ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈ సినిమా హిందీ జనాలను విపరీతంగా ఆకట్టుకుంది. అయితే ఈ బ్లాక్ బస్టర్ మూవీకి 'స్త్రీ 2' అంటూ సీక్వెల్ వస్తున్న విషయం తెలిసిందే.రాజ్‌కుమార్ రావ్, శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. ఈ సినిమాకు కూడా అమర్ కౌశిక్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ మూవీని ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ షూరు చేసింది చిత్రయూనిట్. ఇందులో భాగంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది.ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. చందేరి ప్రజలను ఇబ్బందిపెట్టిన 'స్త్రీ' అనే దెయ్యం ఆ ఊరును విడిచిపెట్టి వెళుతుంది. దీంతో చందేరికి ఇక ఎటువంటి సమస్య లేదు అని ప్రజలు అంతా సంతోషంలో మునిగి తేలుతుంటారు. ఈ క్రమంలోనే ఆ గ్రామానికి తలలేని రాక్షసుడు ఏంట్రీ ఇస్తాడు. అతడు అడుగుపెట్టిన రోజు నుంచే గ్రామంలో మనుషులు మాయం అవుతుంటారు. ఈ క్రమంలోనే చందేరి ప్రజలు మమ్మల్ని కాపాడండి 'స్త్రీ' అనే దెయ్యంను వేడుకుంటారు. మరి స్త్రీ చందేరి ప్రజలను కాపాడడానికి వస్తుందా.. అసలు రాజ్ కుమార్ రావుకు, స్త్రీ అనే దెయ్యనికి సంబంధం ఏంటి, శ్రద్ధా కపూర్ ఎవరు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

ఇక ఈ సినిమాలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ తమన్నా ఓ స్పెషల్ సాంగ్‌లో కనిపించనున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. శ్రద్ధా కపూర్, రాజ్‌కుమార్ రావు, పంకజ్ త్రిపాఠి, అభిషేక్ బెనర్జీ, అపరశక్తి ఖురానా తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు.

# సుకుమార్ మీద కోపంతో గడ్డం తీసేసిన అల్లు అర్జున్.. మ్యాటర్ సీరియస్.?

ప్రస్తుతం టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రాలలో పుష్ప ఒకటి. బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రైజ్' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతుంది. టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయికగా నటిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి గత రెండు రోజులుగా ఒక వార్త సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతుంది.దర్శకుడు సుకుమార్, అల్లు అర్జున్‌ల మధ్య ఉన్న రిలేషన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు ఆర్య సినిమాతో మొదలైన ఈ జర్నీ ఇప్పటివరకు కొనసాగుతుంది. అయితే తాజాగా వీరిద్దరి మధ్య గొడవ జరిగినట్లు తెలుస్తుంది. పుష్ప 2 షూటింగ్ చివరి దశలో ఉన్న క్రమంలో వీరిద్దరి మధ్య గొడవ జరిగినట్లు.. దీంతో అల్లు అర్జున్ సుకుమార్ మీద ఉన్న కోపంతో తన గడ్డం తీసేసి ట్రిప్‌కు



చెక్కేసారని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి.

అయితే గడ్డం పెరిగే బన్నీ షూటింగ్‌కు వచ్చేలోపు సుకుమార్ ట్రిప్‌కు వెళ్లబోతున్నాడని తెలుస్తుంది. దీంతో ఈ విషయం నిజామా కాదా అనేది తెలియాలంటే చిత్రబృందం ప్రకటించేవరకు ఆగాల్సిందే. మరోవైపు వీరి గొడవ వలన ఈ షూటింగ్ వాయిదా పడిందని ఇప్పటికే ఆగష్టు నుంచి డిసెంబర్‌కు వాయిదా పడిన ఈ చిత్రం డిసెంబర్‌లో అయిన విడుదల అవుతుందా లేదా 2025 లోకి వెళుతుందా అనేది తెలియాల్సి ఉంది.

మరోవైపు ఈ మూవీ షూటింగ్ జూలై ఎండింగ్ నాటికి ముగించాలని అల్లు అర్జున్ ఆర్డర్ వేసినట్లు సమాచారం. అయితే షూటింగ్ పూర్తి కావడానికి ఇంకో నెల సమయం పడుతుందని. ఇప్పటికే కొన్ని ఎపిసోడ్‌లను సుకుమార్ రీడిజైన్ చేసినట్లు తెలుస్తుంది. దీంతో ఈ షూటింగ్ ఎఫెక్ట్ పడినట్లు సమాచారం. మరోవైపు వీఎఫ్ఎక్స్ వర్క్ విషయంలో సుకుమార్ కన్విన్స్ కాకపోవడంతో అవి పూర్తి కావడానికి ఎక్కువ సమయం పడుతుందని తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com